# రాంగ్ స్టెప్

**బి.యస్.కుమార్**



స్టాప్ దేర్ మిస్టర్ తేజస్వి. ఆ పిలుపు వినగానే స్థాణువుల్లా నిలబడిపోయాయి పాదాలు. హేండ్సప్ అంటూ మరోసారి హెచ్చరించిందా కంఠం. రెండుచేతులు పైకెత్తి నిల్చున్నాడు. చల్లగాలి రివ్వున వీస్తోంది. అప్పటికే చిమ్మచీకట్లు ముసురుకుంటున్నాయి. పది నిముషాలు నిశ్శబ్దం ఆవరించుకొంది ఆ ఏరియాలో. అలాగే నిల్చుండిపోయాడు. ఎవరా వ్యక్తి అంటూ వెనుదిరిగాడు. మైగాడ్ అప్పుడర్థమైంది తన భ్రమని. ఎవరూ లేరుకదాక్కడ తన జీపు దర్శనం ఇచ్చింది. నాలుగు ఐదు ఎస్పొయిన్‌మెంట్స్ చేశాక వెంటనే మళ్ళీ మరో ఎస్పొయిన్‌మెంట్ పరిశోధన చేస్తూపోతే యీ లాంటి భ్రమలెన్నో...... "డామిట్" అంటూ జీప్ స్టార్ట్‌చేసి పోనిచ్చాడు క్రైం ఇన్స్‌పెక్టర్ తేజస్వి.

"జింజిబార్ పర్వత లోయల్లో విరివిగా స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువగా సాగుతున్నాయి అన్నంత వరకు ఆ స్పెషల్ మ్యాప్ చదివి చేయబోయే కార్యక్రమం కోసం సిగార్ కాలుస్తూ ఆలోచిస్తున్నాడు తేజస్వి. ఇంతలో ఫోన్ మ్రోగిన చప్పుడు. వెళ్ళి అందుకొని హల్లో క్రైం ఇన్స్‌పెక్టర్ స్పీకింగ్. కాస్త దిటవు ప్రదర్శించాడు ఫోన్‌లో. అవతలి నుంచి ఓ బొంగురుగొంతు పలికింది. మిస్టర్ తేజస్వి హోటల్ చాణక్య ముందు వైట్ అంబాసిడర్ ఆగి వుంది. మనం వెతకబోయే స్మగ్లింగ్ టాక్సి అదే. తక్షణమే వెళ్ళి పట్టుకో. ఇంతలో తన అంతరాత్మ హెచ్చరించడం మొదలెట్టింది.

ఫోన్ పెట్టేసి... ఆలస్యం చేయకుండా తన జీప్ స్టార్ట్ చేసి పోనిచ్చాడు.

వైట్ హౌస్ నుంచి తక్షణం దుమ్ము లేపుకుంటూ మాయమయ్యింది జీప్. ఆ రోజు ఎందుకో తక్కువ కష్టమర్స్‌తోటే నిండివుంది హోటల్ చాణక్య. డే అండ్ నైట్ మహారద్దీగా వుంటుంది సిటీలో ఆ ఒక్క హోటల్లో పైనుంచి మంచు ధారాళంగా పడుతోంది. స్ట్రీట్ లైట్స్ మంచుని తరిమికొట్టటానికి ప్రయత్నిస్తున్నాయి. సరాసరి జీప్‌ని హోటల్ ముందు ఆపాడు. దిగబోయేంతలో ఓ అంబాసిడర్ టాక్సీ వాయువేగంతో కదిలింది. తప్పించుకు పారిపోవటానికి ప్రయత్నిస్తున్నారు. స్కౌండ్రల్స్ అని మళ్ళీ స్టార్ట్ చేసి దానికి రెట్టింపు వాయువేగంతో పోనిచ్చాడు. తెల్లటిగుడ్డలా మంచు కమ్ముకొస్తుంది. వాచ్ చూసుకున్నాడు. టైం రాత్రి రెండున్నర గంటలు. స్టీల్‌సిటీ ఏరియా దగ్గరవుతుందనగా స్పీడ్ మీటర్ హండ్రెడ్ చూపిస్తోంది. స్టీల్ ఫ్యాక్టరీ సమీపాన ఓవర్‌టేక్ చేసి ఆపాడు ఆ టాక్సీని. కీచుమని శబ్దం చేస్తూ సడన్‌గా ఆగిపోయింది టాక్సీ.

ఓ అంగలో జీప్‌లోంచి దూకి ప్యాంట్ జేబులోకి కుడిచేతిని పోనిచ్చి, 99 రివాల్వర్ తీసి గురిపెడుతూ వెళ్ళి డోర్ లాగాడు. టాక్సీ డ్రయివర్‌ని కాలర్‌పట్టి బయటికిలాగాడు. కళ్ళు పచ్చబడ్డాయి తేజస్వికి.

తన చిన్ననాటి స్నేహితుడు సాగర్. అతడు టాక్సీ ఒక్కటి కొనుక్కొని అద్దెకి తిప్పుకుంటున్న సంగతి తెలుసు. తను క్రైం ఇన్స్‌పెక్టర్ అయ్యాడని అతడికి తెలుసు. ఇప్పుడు లోనికి తొంగిచూశాడు. ఓ రెండు ఫామిలీలు కూర్చొని ఉన్నాయి. మేరేజ్ ఫంక్షన్‌దేకి వెళ్ళి తిరిగి వస్తున్నారు వారు.

"సారీ" డియర్ ఫ్రెండ్. నా ఎస్పొయిన్‌మెంట్ రాంగ్ స్టెప్ వేసింది.

విష్యుబెస్ట్. వస్తాను... అంటూ అక్కడ్నించి కదిలాడు తేజస్వి జీప్‌తో సహా.

ఈ హఠాత్తు పరిణామానికి ఎలక్ట్రిక్ షాక్ కొట్టినట్లు అయిపోయాడు సాగర్. లోపల ఉన్న ప్రయాణీకులకి మతిపోయింది. కళ్ళముందే వాయువేగంతో మాయమైంది క్రైం ఏజెంట్ జీప్.

స్టీరింగ్ ముందు కూర్చుని స్టార్ట్ చేసి పోనిచ్చాడు సాగర్. హోటల్ ముందు కారు ఆగింది హాట్‌డ్రింక్ తాగుదామని. టైం తెల్లవారు మూడున్నర.

"ఎయిర్ కండీషన్డ్ గదిలో కూర్చుని విస్కీని సిప్ చేస్తున్నాడు తేజస్వి. అప్పుడే ఫోన్‌లో మేసేజ్ అందింది. అది ఏంటా అని వినేసరికి ఇలా తను పట్టుకోబోయే కోకయిన్ స్మగ్లర్స్ ఢిల్లీలో సి.బి.ఐ. స్క్వాడ్‌కి పట్టుబడిపోయిందని. అయితే నాకు టాక్సీని ఫాలో చేయమని ఫోన్‌లో చెప్పింది ఎవరు? తిరిగి సి.బి.ఐ. చీఫ్‌ని ప్రశ్నించాడు. అదే ఫోన్‌లో ఓ అజ్ఞాత స్మగ్లర్ ఆట పట్టించాలని ఫోన్ చేసింది. డామిట్.... రాంగ్‌స్టెప్ వేశాను. అయితే ఫోన్‌చేసిన అజ్ఞాత స్మగ్లర్ కూడ స్క్వాడ్‌కి పట్టుబడినట్లు తెలియజేశారు చీఫ్. తేలిగ్గా నిట్టూర్చి విస్కీని పూర్తిగా సిప్ చేసి బెడ్‌మీద వాలిపోయాడు క్రైం ఇన్స్‌పెక్టర్ తేజస్వి. ●